నవతెలంగాణ
ఆదిలాబాద్
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com
1

## డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కెరమెరి

డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను(స్మార్ట్ టీవీ ద్వారా) ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ తరగతులతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఆంగ్ల భాషలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పిల్లలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రంగయ్య, పాఠశాల చైర్మన్ మహమ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి గజానంద్, ఎంపీడీఓ శేఖర్ పరిశీలించారు. భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి నూతన మెనూను తప్పకుండా అమలు చేయాలని ఇన్‌చార్జి మండల విద్యాధికారి వెంకట్రావును కోరారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మండల విద్యాధికారితో పాటు ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని మండల విద్యాధికారిని కోరారు.



# గందరగోళం మధ్య..ముగిసిన గ్రామసభలు..!

- రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా వర్తింపు
- ఈ పథకాలకు ఎంపికైన వారికి రేపు మంజూరుపత్రాలు
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కొంత ఆలస్యమయ్యే అవకాశం
- అర్హుల జాబితాలో పేర్లు లేవని లబ్దిదారుల్లో ఆందోళన
- తొలి విడత ఎంపిక జాబితాలో పేర్లపై సర్వత్రా ఉత్కంఠ

ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి నిర్వహించిన గ్రామసభలు గందరగోళం మధ్య ముగిశాయి. ఆయా పథకాలకు ఎంపిక చేసిన వాటిలో అనేకమంది అర్హుల పేర్లు లేవని లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఈ సభలు రసాభాసాగా మారాయి. ఈ సభల్లో లబ్దిదారులను ఎంపిక చేసినప్పటికీ..తొలి విడత అర్హులెవరోనని తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. రైతుభరోసా మినహాయించి మిగితా మూడు పథకాలకు లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉండటం.. ఎంపిక జాబితాలో కొందరి పేర్లు మాత్రమే రావడంతో మిగితా వారిలో తీవ్ర అసంతృప్తి కనిపించింది. ముఖ్యంగా తమకు రేషన్‌కార్డులు రాలేవని అనేక మంది ఆవేదన వ్యక్తం చేయగా.. ఇందిరమ్మ ఇండ్లకు ఒక్కో గ్రామంలో సుమారు 200 నుంచి 300మంది వరకు ఎంపిక చేశారని..వీరిలో ఎవరికి తొలుత వస్తుందోనని అయోమయానికి గురవుతున్నారు. అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎంపిక ఉంటుందని చెబుతున్నారు. కాగా ఈ పథకాలకు ఎంపికైన వారికి ఈ నెల 26న మంజూరుపత్రాలు అందించనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఎంపిక చేపట్టింది. ఇప్పటికే కొన్ని పథకాలు అమలవుతుండగా.. మరో నాలుగింటిని అమలు చేయాలని నిర్ణయించింది. కీలకమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ వంటి పథకాల అమలుకు శ్రీకారం చుట్టనుంది. వీటికి సంబంధించి కుల గణన సర్వే చేపట్టి లబ్దిదారుల గుర్తింపు చేపట్టారు. ఈ జాబితా ప్రకారం అర్హులను గుర్తించేందుకు ఈ నెల 21వ తేదీ నుంచి శుక్రవారం వరకు నాలుగు రోజుల పాటు గ్రామ, వార్డు సభలు నిర్వహించారు. ఇందుకు ఆయా మండలాల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన ఈ సభల్లో పథకాలకు తమను గుర్తించలేదని అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఆయా పథకాలకు సంబంధించి గుర్తించిన అర్హుల జాబితాను చదివి వినిపించగా.. రైతు భరోసా మినహాయించి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసాలో తమను పరిగణనలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు చోట్ల సభలు గందరగోళంగా మారగా..అధికారులు ఎంపిక కాని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని ఇది నిరంతరం ప్రక్రియని సర్దిచెప్పారు. ప్రభుత్వం సైతం స్పందించి మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో అనేక మంది అర్హులు గ్రామసభల్లో మరోసారి దరఖాస్తులు అందించడంతో వివాదం సద్దుమణిగింది.

**వెల్లువెత్తిన దరఖాస్తులు..!**

ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే లబ్దిదారులను గుర్తించింది. ఉమ్మడి జిల్లా కింద రైతు భరోసా కింద 18.05లక్షల ఎకరాల భూమిని సాగు భూమిగా గుర్తించగా.. 13,128 ఎకరాలు సాగుకు యోగ్యం లేదని గుర్తించారు. రేషన్‌కార్డులకు 72,064మందిని, ఇందిరమ్మఇండ్ల కోసం 2,08,868మందిని గుర్తించారు. ఆత్మీయ భరోసా కింద ఆదిలాబాద్ జిల్లాలో 77,479ని ఎంపికచేసింది. కాగా వీరి పేర్లను గ్రామసభల్లో పెట్టగా..ఇంకా అనేక మంది అర్హులు ఉన్నట్లు లబ్దిదారులు పేర్కొంటున్నారు.దీంతో అధికారులు మరోసారి దరఖాస్తులకు అవకాశం కల్పించారు. ఈ లెక్కన ఈ నాలుగు రోజుల పాటు నిర్వహించిన సభల్లో ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 5579మంది, రేషన్‌కార్డుల కోసం 8353మంది దరఖాస్తులు అందించారు. ఇక 473 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం 16,730మంది, రేషన్‌కార్డుల కోసం 32,727మంది. ఆత్మీయ భరోసాకింద 13,666మంది, రైతు భరోసా కోసం మరో 387మంది దరఖాస్తులు అందించారు. ఉమ్మడి జిల్లా పరంగా చూస్తే ఈ సంఖ్య మరింత అధికంగా ఉండనుంది.

**రేపు మంజూరు పత్రాలు**

ప్రభుత్వ నాలుగు పథకాలకు ఎంపిక చేసిన లబ్దిదారులకు గణతంత్ర దినోత్సవం రోజున మంజూరుపత్రాలను అందించనుంది. ప్రారంభం రోజున మండలాల వారీగా కొంత మందిని ఎంపిక చేసి వారికి పత్రాలు అందించగా..మిగితా పత్రాలను గ్రామాలు, వార్డుల్లోనే పంపిణీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా ఈ ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పరిగణనలోకి తీసుకుంటామని చెబుతున్నారు. ఆయా పథకాలకు లబ్దిదారులను గుర్తించినా..తొలి విడతలో ప్రభుత్వ ప్రాముఖ్యత కలిగిన వారినే ఎంపిక చేస్తామని చెబుతున్నారు. వికలాంగులు, ఒంటరి మహిళలు, పారిశుధ్య కార్మికులు ఇలా ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఎంపిక ఉంటుందని తెలుస్తోంది. దీంతో అనేక ఏండ్ల నుంచి ఇల్లు లేకుండా ఉన్న అనేక మందిలో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. మరోపక్క ఇందిరమ్మ ఇండ్ల మంజూరు మాత్రం కొంత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇండ్ల కోసం అనేక మంది దరఖాస్తులు అందించడంతో ఎంపికలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలనే ఉద్దేశంతోనే కొంత జాప్యం జరగనున్నట్లు తెలుస్తోంది.



గురువారం ఇచ్చోడ మండలం కోకస్‌మన్నూర్ గ్రామ సభలో పాల్గొన్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, జడ్పీ సీఈఓ



ఆదిలాబాద్ రూరల్ మండలంలో గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు

## నాగోబా జాతరకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్ర పండుగగా పేరుగాంచిన ఆదివాసుల కొంగుబంగారమైన కేస్లాపూర్ నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగోబా దర్బార్ హాలులో నిర్వహించిన జాతర సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగోబా జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చే ఏడాది కల్లా రూ.15కోట్ల రోడ్డు విస్తరణకు కృషి చేస్తామన్నారు. రూ.6కోట్లు 3రోజుల్లో కలెక్టర్ ఖాతాలో జమ అవుతాయన్నారు. కేస్లాపూర్ అభివృద్ధి కోసం 13 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందించామన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఛత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుండి ప్రజలు పెద్ద ఎత్తున నాగోబా మహా జాతరకు తరలి వస్తారని, జాతరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతతో పాటు నీటి సౌకర్యం ముఖ్యమని తెలిపారు. జాతరలో ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, కరెంటు కోతలు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. జాతరలో వెలిసే తినుబండారాల నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ అధికారులు నిఘా పెట్టాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బస్సులతో పాటు రాష్ట్రమంతా తెలిసేలా అన్ని బస్సులపై నాగోబా జాతరకు సంబంధించిన పోస్టర్లను పెట్టాలన్నారు. జాతరలో మత్తు పదార్థాలు రాకుండా ఎక్సైజ్ అధికారులు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నాగోబా మహా జాతర 31న దర్బార్‌కు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో పాటు పలువురు మంత్రులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. పోలీస్ ఆధ్వర్యంలో సామాన్య ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

## కొనసాగుతున్న గ్రామ సభలు

- తాంద్ర(జి), బీరవెల్లిలో ప్రశాంతం
- జామ్, బోరిగామ్‌లో గందరగోళం



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని జామ్, బీరవెల్లి, తాంద్ర(జి), బోరిగామ్ గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అమలుపై ఇదివరకు దరఖాస్తు చేసుకున్న అర్హుల పేర్లు అధికారులు సభలో చదివి వినిపించారు. అర్హులై ఉండి పేర్లు రానివారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. తాంద్ర(జి), బీరవెల్లి గ్రామాల్లో ప్రశాంతంగా జరుగగా బోరిగామ్ గ్రామ అనుబంధ గ్రామం గొడిసర గ్రామానికి ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. జామ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై గందరగోళం నెలకొంది. ఇండ్లు ఉన్నవారికే జాబితాలో పేర్లు వచ్చాయని నిరుపేదలకు పథకాల్లో పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు లక్ష్మీకాంతారావు, అజీజ్‌ఖాన్, మౌనిక, దేవిదాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటనర్సయ్య, జూనియర్ అసిస్టెంట్ శేఖన్న, రికార్డు అసిస్టెంట్ అశోక్, ఎపిఓ లక్ష్మారెడ్డి, ఏఈఓలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఇచ్చోడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈవో జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అడెగామ(కె) ప్రభుత్వ పాఠశాల వద్ద గ్రామ సభను జెడ్పి సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో లక్ష్మణ్ మాట్లాడుతూ మండలంలో ప్రశాంతంగా గ్రామ సభలు ముగిశాయన్నారు. నాలుగు రోజులుగా 33 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు 1709, రేషన్ కార్డులు 3095, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 939, రైతు భరోసాకు 2, మొత్తం 5745 వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జనవరి 26 రిపబ్లిక్ డే నుండి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-వాంకిడి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండల కేంద్రంలోని జైత్‌పూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో అదనపు ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందరిమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరు కూడా భయపడాల్సిన అవసరంలేదని, పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. ప్రజలకు అన్నివేళల పథకాలు అందించడం కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. అలాగే మండలంలోని నవెగావ్, సవాతీ, కోమటిగూడ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, అధికారులు, కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పడరాని పాట్లు

- ఆత్మహత్యలకు పాల్పడుతున్నా సర్కారు స్పందించడం లేదు
- జిల్లాలో పర్యటించిన రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ
- అన్నదాతలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా





నవతెలంగాణ- బేల, ఆదిలాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం పర్యటించిన కమిటీ సభ్యులు ఇటీవల పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన బేల మండలం రేణిగూడకు చెందిన జాదవ్ దేవురావు కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. అనంతరం ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయిలో పర్యటించి పంట క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం యాపల్‌గూడలో రైతులతో ముచ్చటించారు. అన్నదాతలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులకు తెలియజేశారు. ముఖ్యంగా రుణమాఫీ, రైతు భరోసా అందక తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు. బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా విషయంలో రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రైతులు చేసుకుంటున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనని, దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు సైతం ప్రభుత్వానికి ధైర్యం కావడం లేదని, రైతులు పిట్టల్లా రాలిపోతున్నా స్పందించడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ అసమర్థతతో విసుగెత్తిన రైతులకు భరోసా కల్పించి వారిలో ధైర్యం నింపడమే కమిటి పర్యటనల ముఖ్య ఉద్యేశమని అన్నారు. ప్రభుత్వానికి స్వయం నిర్దేశిత లక్ష్యం లేకపోవడం కారణంగానే ప్రజలు, రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ, విదేశాలకు తిరిగే బదులు క్షేత్రస్థాయిలో రైతుల ఇక్కట్లు పట్టించుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా మాజీ మంత్రి, అధ్యయన కమిటి సభ్యులు, మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని, రైతు భరోసా, రుణమాఫీ కాకపోవడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. అంతకుముందు బాధిత కుటుంబానికి జోగు రామన్న రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీలు కోటి రెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజీ రెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నారు.

## లక్ష పోస్టుకార్డుల ఉద్యమం

నవతెలంగాణ - కాసిపేట

మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార జేఏసీ చేపట్టిన లక్ష పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకునే సందర్భంగా జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగాన్ని లేదా రాజ్యాంగ చిత్రపటాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా సంస్థల్లో పెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడిసెల సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో కార్పొరేషన్ కానున్న ఆదిలాబాద్

- అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ మున్సిపల్ వైశాల్యంలో పెద్దదిగా ఉందని, భవిష్యత్తులో కార్పొరేషన్ అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముమ్మరంగా చేపడుతున్నామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. పట్టణంలోని ద్వారకనగర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. రూ.20లక్షలతో సీసీ డ్రైనేజీల కోసం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్, కాలనీ వాసులు దేవిదాస్ దేశ్‌పాండే, తాటిపెల్లి శివప్రసాద్, బండారి వామన్, అన్నదానం జగదీష్, అశోక్ పాల్గొన్నారు. అదే విధంగా వార్డు నంబర్ 47లోని పోలవార్ కాంప్లెక్స్ వద్ద రూ.20లక్షలతో బీటీ, సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రెన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్, సోమ రవి, కాలనీ ప్రజలు గోర్ల సంతు, పోలవార్ సురేష్, పోతారాజు గంభీర్, వట్టం భూమయ్య, కొమ్మువార్ రాజేష్ పాల్గొన్నారు. వార్డు నంబర్ 27లో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. నాణ్యత లోపించకుండా పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రూ.11కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే 16, 17 వార్డుల్లో పనులకు సంబంధించి భూమిపూజ చేశామన్నారు. పట్టణంలోని మురికి నీరు కాలువల ద్వారా సమీపంలోని చెరువుల్లో కలిసి నీరు కలుషితం అవుతున్నాయన్నారు. రూ.320కోట్లతో ఎస్టీపీ ప్లాంటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, బీజేపీ సీనియర్ నాయకులు గందే విజయ్ కుమార్, గందే కృష్ణ కుమార్, జోగు రవి, ఆరె కటిక సంఘం అధ్యక్షుడు మురకర్ శ్రీనివాస్, శివాజీ, అంజనేయులు, గుండావార్ సంతోష్ పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నార్నూర్ : పాఠశాలలో ఆడుకుంటూ మృతి చెందిన విద్యార్థి రాథోడ్ బన్నీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అజయ్ పవార్ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యార్థి కుటుంబానికి పరామర్శించారు. గణతంత్ర దినోత్సవ క్రీడా పోటీలో భాగంగా ఖోఖో ఆడుతూ విద్యార్థి మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. ఇలాంటి సంఘటనలు పాఠశాలలో జరగకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించడానికి నర్సింగ్ స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఉపాధ్యాయులు ఏ విధంగా స్పందించాలి, ఉపాధ్యాయులే సీపీఆర్ చేసే విధంగా వైద్యశాఖ ద్వారా శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పిఆర్టియు ఉట్నూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆడే జవీందర్, రాష్ట్ర కార్యదర్శి రాథోడ్ దత్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ నిరూప్ నాయక్, చిక్రమ్ లక్ష్మణ్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

## పోలీసుల పిల్లలకు చిల్డ్రన్ పార్క్

**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**

పోలీసు సిబ్బంది పిల్లల కోసం ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్‌ను శుక్రవారం ఎస్పీ గౌస్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు తమ విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే ఉద్యేశంతో ఈ చిల్డ్రన్ పార్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ.కాజల్ సింగ్, సీఐ మొగిలి, ట్రైనింగ్ డీఎస్పీ నాగేందర్, గౌస్, ఎస్ఐ సునీల్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు షూలు అందజేత

**నవతెలంగాణ-తలమడుగు**

మండలంలోని అర్లి(కె) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం షూలు, బెల్టులు, టై పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏకలవ్య యూత్ అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, మాజీ సర్పంచ్ నారు కిష్టన్న, గ్రామస్తులు చిలుకూరి రమేష్‌రెడ్డి, ఎనుగంటి శ్రీకాంత్, కొరండ్ల పురుషోత్తం, బోండ్ల ప్రశాంత్, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్, సాయి, కంది స్వామి, ఆకాష్ పాల్గొన్నారు.



## టీఏజీఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ



**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**

మండలంలోని కేస్లాపూర్‌లో శుక్రవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం క్యాలెండర్-2025ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఉదారత



**నవతెలంగాణ-బోథ్**

మండలంలోని దన్నూర్(బి) ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సురేష్ వైద్య తన ఉధారతను చాటుకున్నాడు. ఇదే పాఠశాలలో 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేసిన అభిమానంతో ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు తన విద్యార్థులేనని భావించి విద్యార్థులకు ఆటలపోటీలకు ప్రార్ధన సమయంలో ఉపయోగపడుతుందని ఆయన గొప్ప మనస్సుతో సౌండ్ సిస్టంను దన్నూర్(బి) ఉన్నత పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు నాపై చూపిన అభిమానమే వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డె, ఉపాధ్యాయులు రావుల శంకర్, వీడీసీ సభ్యులు, రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ గంగారాం, ఉపాధ్యాయులు బైరి సతీష్ కుమార్, సుకుమార్, నటేష్, విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించకుండా గ్రామసభలు

- బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం



**నవతెలంగాణ-బోథ్**

ప్రోటోకాల్ పాటించకుండా గ్రామసభలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని చింతలబోరిలో నిర్వహించిన గ్రామసభలో బీఆర్ఎస్ నాయకులు తిరగబడ్డారు. గ్రామసభలో ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీపై ఎమ్మెల్యే ఫొటో లేనందున బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ప్రత్యేకాధికారి సూరజ్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల నుంచి ఈ నమునాలతో రావడంతో గ్రామసభలో పెట్టడం జరిగిందన్నారు. అనంతరం అధికారులు నాలుగు పథకాలపై అర్హులైన వారి పేర్లు చదివించారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారి పేర్లు రాకపోవడంతో అర్హులైన వారు అధికారులను నిలదీశారు. దీంతో గ్రామసభ గందరగోళ వాతావరణంలో ముగిసింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైనవారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నిర్మల్**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం గ్రామ, వార్డు సభల్లో భాగంగా వార్డు నెం 33 భాగ్యనగర్ రాధకృష్ణ మందిరం, పూసల సంఘ కమిటీ హాల్‌లో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన వారి నుంచి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడారు. కార్యక్రమంలో డీఈ హరిభూవన్, అడప శ్రీకాంత్, కౌన్సిలర్ అన్వర్ పాషా, సంబంధిత అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 26న కబడ్డీ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక పోటీలు

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సీనియర్ పురుషుల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉష్కం రఘుపతి, జబాడే రాష్ట్రపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సంబంధిత ఒరిజినల్ ఆధార్ కార్డుతో మధ్యాహ్నం 1 గంటకు స్టేడియంలో రిపోర్టు చేయాలని సూచించారు. ఇతర వివరాలకు 7702035200 సంప్రదించాలని సూచించారు.

## లక్ష పోస్టు కార్డులు పంపిస్తాం

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్**

మావల మండలంలోని బట్టిసవర్గాం డీఎస్పీ మండల బాధ్యులు దర్శనాల అనిల్, చందు మహారాజ్, శివకుమార్‌లను డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ కలిసి లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా ఈ రోజు పోస్ట్ చేసేందుకు పోస్ట్ కార్డులను అందజేశారు. పోస్ట్ కార్డులను పీఎం నరేంద్ర మోడీకి చేరేంతవరకు పంపిస్తుండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేయాలని కోరారు.

# తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు :ఎమ్మెల్యే




**నవతెలంగాణ-ఉట్నూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కారం, లింగోజితండ, టక్కుగూడ గ్రామపంచాయతీతో పాటు ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీలలో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని, ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. సర్వేలలో వివరాలు నమోదు కాని వారు దిగులు చెందొద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలను ఇస్తామని తెలిపారు. గరీబోళ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12వేలు ఇస్తామన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలపై సామాజిక మాధ్యమాలలో వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు అమ్మి మోసపోవొద్దు

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




**నవతెలంగాణ-కుభీర్**

మండలంలో ఉన్న ఆయా గ్రామాల రైతులు తాము పండించిన ప్రతి గింజలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి నాఫెడ్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. యంత్రాలకు ప్రత్యేక పూజలు చేసి రైతులను సన్మాంచారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలోనే ముందుగా కుభీర్ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో ఉన్న ఆయా గ్రామాలకు చెందిన రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేపడుతున్నామని అన్నారు. రైతులకు మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,550 ఇస్తున్నామని అన్నారు. రైతులు ముందుగా టోకెన్ తీసుకొని మార్కెట్‌కు కందులు తీసుకురావాలని తెలిపారు. అదే విధంగా డోడర్నా చెరుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. వాటి పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. మండలంలోని వివేకానంద చౌరస్తా నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు రహదారి గుంతల మయంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగా చరణ్, మాజీ ఎంపీపీలు బోయిడి విఠల్, నగేష్, మల్లన్న, బీజేపీ మండలాధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గంగన్న, బషీర్, బంక బాబు గులాబ్ నాయక్, మండల రైతులు, నాయకులు ఉన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అవి పాటించని కారణంగా ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, లక్షలాది మంది క్షతగాత్రులవుతున్నారని ఎంవీఐ అశ్వంత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్ డేను నిర్వహించారు. ఇందులో ప్రమాద రహితంగా బస్సు నడిపిన డ్రైవర్‌ను సన్మానించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహిస్తు, డ్రైవర్లకు గులాబి ఇస్తు ప్రమాద రహితంగా వాహనాలు నడపాలని విద్యార్థులతో కలిసి అధికారులు కోరారు. ఈ సందర్భంగా ఎంవీఐ అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతున్న వారిలో అధికంగా యువకులే ఉంటున్నారన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, ప్రమాదాలకు కారణమవుతున్నారని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ తెలియని కారణంగా ఏటా వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. లక్షల మంది గాయాలతో ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. విద్యార్థులు నియమాల గురించి తెలుసుకుంటూ ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. నెల రోజుల పాటు పోలీసు, ఆర్టీసీ, రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఆర్ఎం ప్రణీత్, ఏఎంవీఐ విజయ్ కుమార్, డీఎం కల్పన, టూ టౌన్ సీఐ కరుణాకర్‌రావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యల పాపం బీఆర్ఎస్ పార్టీదే



**నవతెలంగాణ-బోథ్**

రైతు ఆత్మహత్యల పాపం బీఆర్ఎస్ పార్టీదేనని మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో స్థానిక మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న సొంత మండలంలోనే ఆయన అధికారంలో ఉన్నప్పుడే ఎక్కువ రైతు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. చంపినోడే సంతాపసభ పెట్టినట్టు బీఆర్ఎస్ ఆత్మహత్యల నివారణపై కమిటీ వేయడం శోచనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మహత్యలను ప్రేరేపించింది బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రైతులకు సబ్సిడీలు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయక రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరలు అమలు చేయలేక పోయిందన్నారు. బేల, గుడిహత్నూర్ మండలాలలో గిరిజన రైతు ఆత్మహత్యలను రాజకీయం చేయడానికి జిల్లాలో పర్యటించే నైతిక అర్హత మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జోగు రామన్న, సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీకి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, రైతు నాయకుడు నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అబుద్ పాల్గొన్నారు.

## పోచమ్మ విగ్రహా ఆవిష్కరణ పోస్టర్ల విడుదల

**నవతెలంగాణ-బోథ్**

మండల కేంద్రంలో పట్టణ సినిమా టాకీస్ ఆవరణలోని పురాతన శ్రీ కొట్టాల పోచమ్మ ఆలయంలో ఈనెల 30, 31, ఫిబ్రవరి 1 మూడు రోజులలో పాటు నూతన పోచమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం పండరి పంతులు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గొర్ల రాజు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుగు భోజన్న, కొట్టాల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టాల రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరం చంద్రమోహన్, కోశాధికారి కట్కూరి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డు శ్రీను, కోల శ్రీకాంత్, కడేరుల రోహిత్, కడేరుల గణేష్, కిరణ్, గణేష్, గజానంద్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, నాయకులు గంగుల మల్లేష్, మేరుగు నరసింహదాస్, మాసం అనిల్, సగ్గం దాస్, ఆబూద్ పాల్గొన్నారు.



## డీటీఓను కలిసిన పెన్షనర్స్ అసోసియేషన్



**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

జిల్లా ట్రెజరీ అధికారిగా శ్రీరామ్ చందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ శాఖ అధ్యక్షుడు ఎస్.శశికాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి క్యాలెండర్, డైరీ అందజేశారు. పెన్షనర్స్ సమస్యలు వివరించగా వారు సానుకూలంగా స్పందించి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. అదే విధంగా పదకొండు సంవత్సరాల మూడు నెలల సర్వీస్ పూర్తి చేసుకున్న పెన్షనర్స్ కమ్యుటేషన్ వెంటనే జమ చేస్తామని, కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్ రాని వారందరికీ ఏజీ నుంచి వచ్చిన వెంటనే పెన్షన్ మంజూరు చేస్తామని, లైఫ్ సర్టిఫికేట్ మార్చి 31వ తేదీలోగా సబ్మిషన్ చేసుకోవాలని డీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నూతుల దయాకర్‌రెడ్డి, కార్యదర్శి జగన్మోహన్, కోశాధికారి బాపూరావు, గంగాధర్, అశోక్ వైద్య, జీ. దేవిదాస్, ఎస్.రాజవర్ధన్, జిలానీ, మస్తాన్, ఉమాకాంత్, దిలీప్, పురుషోత్తం, జ్ఞానేశ్వర్, ముఖీద్, షబ్బీర్ పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-బోథ్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ టీజీజేఎల్ఏ-475, ఆదిలాబాద్ జిల్లా క్యాలెండర్‌ను ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బోథ్ ప్రిన్సిపాల్ విఠల్ ఆవిష్కరించారు. అలాగే జిల్లా నాయకులకు బోథ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాజ్, ఉదయ్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, నాందేవ్, అనిల్, నగేష్, లక్ష్మీపతి, వనజ పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

**నవతెలంగాణ-పెంబి**

ప్రస్తుతం సాగులో ఉన్న భూములకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రైతు భరోసా పంట పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నట్టుగా మండల వ్యవసాయాధికారి నవీన్ నాయక్ తెలిపారు.శుక్రవారం ఏఓ నవీన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి ఒకటో తేది వరకు కొత్తగా పట్టా పాస్ బుక్‌లు పొందిన రైతులందరూ కూడా తప్పనిసరిగా ఈ ఎండాకాలం సీజన్‌కు సంబంధించి రైతుబంధు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి గానీ మండల వ్యవసాయ కార్యాలయంలో కానీ అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజ్ కుమార్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధియే ముందున్న లక్ష్యం



**నవతెలంగాణ-ఇచ్చోడ**

గ్రామాలాభివృద్ధియే నా ముందున్న లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దాబా(కె) గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనం వద్ద సీసీ ఏర్పాటు కొరకు రూ.3లక్షలతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో యువకులు నిర్వహిస్తున్న జాదవ్ లక్ష్మణ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపుకు హాజరై గెలుపొందిన టీములకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు ముండే పాండురంగ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, గ్రామస్తులు మెస్రం అమృత్‌రావు, లక్ష్మీకాంత్ పటేల్, గైకాంబ్లే గణేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

**నవతెలంగాణ-కుభీర్**

మండలంలోని కస్రా గ్రామంలో శుక్రవారం రూ.2లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు బషీర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతివార్డులో సీసీ రోడ్డు, మురికి కాలువలు నిర్మించేందుకు ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కృషితో మండలాన్ని మరింత అభివృద్ధి పర్చేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బంకబాబు, వివేకానంద, శివాజీ, తిరుపతి, మోహన్, గ్రామస్తులు ఉన్నారు.

## రెండో రోజు ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలు

**నవతెలంగాణ-నిర్మల్‌టౌన్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలలో భాగంగా రెండో రోజు క్రికెట్ పోటీలను ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో గంగిశెట్టి ప్రేమ్ కుమార్, విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్, విభాగ్ హాస్టల్ కన్వీనర్ బొయిడి ఆకాష్, జిల్లా కన్వీనర్ మూడపెల్లి దినేష్, కార్యాలయ ఇన్‌చార్జ్ వంశీ, జగదీశ్, నవదీప్, మున్న, అదిత్య పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని రవీంద్రనగర్-2లో నూతనంగా నిర్మిస్తున్న 132 కేవీ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈ శేష రావు సందర్శించారు. పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెండు నెలలోపు పనులు పూర్తిచేసి, నాలుగు మండలాలకు నాణ్యమైన విద్యుత్ కనెక్షన్‌లను ఇచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయనతో పాటు ఏడీఈ రాజేశ్వర్, ఏఈ శ్రీకాంత్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.




3

# నవతెలంగాణ

# కుమురంభీం ఆసిఫాబాద్

శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com


## డీఎంఎఫ్‌టీ నిధులకు సీఎండీకి వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సింగరేణి డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వరావు సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌ను హైదరాబాద్‌లో వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి పరిసరాల గ్రామాల అభివద్ధికి డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేసి గ్రామాల అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ నిధులతో గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివధి పనులు జరుగుతాయని అన్నారు. స్పందించిన సీఎండీ త్వరలోనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపినట్లు వివరించారు.



## అంత్యక్రియలకు వెళ్లి మహిళ మృతి

నవతెలంగాణ-జన్నారం

ఆడబిడ్డ భర్త అంత్యక్రియలకు వెళ్లి మహిళ మృతి చెందిన సంఘటన జన్నారం మండలం తిమ్మాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తులు.. మతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన టేకుమల్ల రజిత (30) వివాహం లక్షెట్టిపేట మండలం ఎల్లారంకు చెందిన సత్తయ్యతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. మృతురాలి ఆడబిడ్డ భర్త ఇటీవల బెహరాన్ దేశంలో మృతి చెందగా అంత్యక్రియల నిమిత్తం తిమ్మాపూర్‌కు వచ్చింది. ఈ క్రమంలో బీపీ తక్కువ కావడంతో ఆమె తండ్రి జునుగురు లింగన్న తాళ్లపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. తిమ్మాపూర్‌కు తిరుగు ప్రయాణం కాగా, మార్గమధ్యలో వారి ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ఘటనలో రజిత తలకు తీవ్రగాయమైంది. చికిత్స కోసం అంబులెన్స్‌లో మేదరిపేట ఆసుపత్రికి, అక్కడి నుంచి మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి భర్త సత్తయ్య ఉపాధి నిమిత్తం దుబాయికి వెళ్లాడు. మతురాలికి ప్రియన్సి, దేవన్షి అనే ఇద్దరు కుమార్తెలున్నారు. దీంతో అటు ఎల్లారం.. ఇటు తిమ్మాపూర్‌లో.. ఇరు కుటుంబాల్లో విషాద ఛాయాలు అలుముకున్నాయి.



## జంగుబాయి పుణ్యక్షేత్రంలో మొక్కులు తీర్చుకున్న సాకడ గ్రామస్తులు



నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసుల ఆరాధ్య దైవం, భక్తులు కోరిన కోరికలు నెరవేర్చే కొంగుబంగారంగా విలసిల్లుతున్న జంగుబాయి దేవతను దర్శించుకునేందుకు శుక్రవారం సాకడ గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు తరలివెళ్లారు. డోలు, వాయిద్యాల నడుమ పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పుణ్యక్షేత్రంలోని అమ్మవారిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. టోప్లకస, సిద్దికస, రావుడ్ దేవతలకు, పోచమ్మ, మైసమ్మ దేవతలకు ఆదివాసీ సంప్రదాయం పద్ధతిలో పూజలు చేసి జంగుబాయి గుహను దర్శించుకున్నారు. అనంతరం పుణ్యక్షేత్రంలో మహిళలు సాంప్రదాయ నత్యలతో ఆడి పాడారు, మొక్కులు తీర్చుకునేందుకు తరలి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపి పెందూర్ మోతిరాం, దంబిరావు, ఆదివాసులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటుహక్కుకు ప్రాధాన్యత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు నిర్వహించిన స్థాయి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఓటు హక్కు విలువ తెలుసుకొని ఉండాలన్నారు. సరైన నాయకులకు ఎన్నుకున్నపుడే దేశ అభివద్ధి సాధ్యమవుతుందని, ఓటుకు మాత్రమే ఈ బలం ఉందన్నారు. పోటీల్లో మొదటి బహుమతి టీజీ మోడల్ స్కూల్ విద్యార్థిని అలీజా సాహిజాన్, రెండవ స్థానంలో బాలుర పాఠశాల విద్యార్థి నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాష్ రాథోడ్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు విజేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని కనికి గ్రామానికి చెందిన బుర్రి బాపు కు చెందిన పత్తి ఇటీవల కాలి పోయిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న ఆదివాసీ కొలవర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డబ్బా బాపు శుక్రవారం సదరు రైతుకు ఆర్థిక సహాయం అందించారు. ఇందులో యువజన నాయకులు కుర్మ ప్రసాద్ సొల్లా బాపు, పూజారి సుగుణకర్, నాయిని సోమయ్య, బర్ల పెంటయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో టూ కే రన్

**వాంకిడి:** ఈనెల 26న 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టుకే రన్ నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు విజయ్, సురేష్, మనోజ్, దీప్, పాండు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం 11 గంటలకు జశ్వంత్ బుద్ధవిహార్ నుండి టు కే రన్‌ను ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ పితరంజన్ పాల్గొంటారని తెలిపారు. టుకే రన్‌ను యువతి, యువకులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు రక్తదాన శిబిరం

**ఆసిఫాబాద్ :** గోండ్వాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు అయూబ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదాతలు తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు.

## నేడు నేషనల్ ఓటర్ల దినోత్సవం

**వాంకిడి:** మండల కేంద్రంలో శనివారం ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ రియాజ్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, అధికారులు అధికసంఖ్యలో పాల్గొని నేషనల్ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీతో పాటు ప్రతిజ్ఞ కూడా చేయడం జరుగుతుందని, దీనికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని నేషనల్ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-వాంకిడి

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కషి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం మండలంలోని జైత్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన సర్వే, ప్రజావాణి కార్యక్రమాలలో అందిన దరఖాస్తులను దఫీకరించి ఇంటింటా సర్వే, గ్రామాలలో సర్వే నిర్వహించి జాబితాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగి ఉండి జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జాబితాలో అనర్హులు పేర్లు ఉంటే అభ్యంతరాలు తెలిపినట్లైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాగుకు యోగ్యంగా ఉన్న భూములకే రైతుభరోసా అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులు వివరాల చేర్పులు, మార్పులు, తొలగింపుల కొరకు అవకాశం ఉందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద అర్హులైన నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమి లేని వారందరికీ పథకం వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**తిర్యాణి :** అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందకూడదని తిర్యాణి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డీడీ రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అర్హుల జాబితాను చదివి వినిపించారు. అందులో కొన్ని చనిపోయిన వాళ్ళ పేర్లు, ఒకే ఇంట్లో ఇద్దరు లబ్దిదారులు ఉండడం, ఇప్పటివరకు ఉపాధి పనికి వెళ్ళని వారి పేరు రావడంతో గ్రామ పంచాయతీ ప్రజలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కొద్దిసేపు గందరగోలంగా మారిన అధికారులు వాటిని సరిచేసి తుది జాబితాను ప్రకటిస్తామని తెలపడంతో ప్రజలు శాంతించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు అర్హులై ఉంటే ప్రభుత్వ పథకాలు అందుతాయని డీడీ రమాదేవి, ఎస్ఐ శ్రీకాంత్ ప్రజలకు నచ్చజెప్పారు. ఇంకా అర్హులై ఉండి జాబితాలో పేరు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, ఏపీవో ఉస్మాని, ఏఈఓ వినోద్, తహసీల్దార్ జూనియర్ అసిస్టెంట్ సాయి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కారోబార్ తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కెరమెరి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీలో జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని జడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకధికారి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజల దగ్గర నుండి సంక్షేమ పథకాలపై అభిప్రాయ సేకరణ సర్వేకు సంబంధించి కెరమెరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభకు డీపీఓ భిక్షపతితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ గ్రామ సభల్లో చదువుతున్న జాబితాలో పేర్లు లేని లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరోసారి ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రైతు భరోసా కింద సాగు భూములకు మాత్రమే భరోసా మొత్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాళ్లగుట్టలు, వెంచర్లు, ప్లాట్లు లాంటి భూములను గుర్తించడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20రోజులపైగా పని చేసిన కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీరికి సంవత్సరానికి రూ.12,000 చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రతి ఇంటికి అధికారులు సర్వే చేయడం జరిగిందని వివరించారు. దీని ప్రకారం అర్హులైన వారిని, కానివారిని గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చదివి వినిపించడం జరుగుతుందని, అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలన్నారు. వాటిని సభలో నమోదు చేసి క్షేత్రస్థాయిలో మరోసారి అటువంటి వాటిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వినోద్, ఎంపీడీవో అంజద్ పాషా, తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, పంచాయతీ కార్యదర్శి గణేష్, మండల వ్యవసాయ అధికారి యుగేందర్, ఏఈఓ, శిల్ప, ఈజీఎస్ ఎపిఓ మల్లయ్య పాల్గొన్నారు.

**రేషన్ కార్డుల జాబితాపై నిలదీత**

అర్హులైన లబ్దిదారుల అనేక మంది పేర్లు జాబితాలో లేకపోవడంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోర్ల వెంకటేష్ గ్రామ సభలో అధికారులను నిలాదీశాడు. ఏడేళ్లుగా రేషన్ కార్డుల కోసం పలు దఫాలుగా దరఖాస్తులు చేసినప్పటికీ రేషన్ కార్డులు మంజూరు ఎందుకు కావడం లేదని ప్రశ్నించారు. 26నుంచి ప్రారంభించే పథకాలను అర్హులైన వారికి లబ్ది చేకూరెలా చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన రాహిత్యంతో చాలా మంది పేదలకు జాబ్‌కార్డులు లేవని, అలాంటి వారిని గుర్తించి సత్వరమే జాబ్ కార్డులు అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టే ఆత్మీయ భరోసా పథకంలో వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.



కెరమెరి : అధికారులను నిలదీస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు పోర్ల వెంకటేష్

## అప్రమత్తతే ప్రమాదాల నివారణకు ఆయుధం



**ఆసిఫాబాద్ :** ప్రమాదాలు ఏ క్షణమైనా ఎప్పుడైనా ఏ రూపంలోనైనా జరిగే అవకాశాలు ఉన్నాయని, అప్రమత్తతే వాటి నివారణకు సరైన ఆయుధమని ఏఎంవిఐ రాజమల్లు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించిన డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు అనుకోకుండా జరుగుతాయని, అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆర్టీసీపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టే దిశగా డ్రైవర్లు బస్సులు నడిపే సమయంలో ఆరోగ్యవంతంగా నిర్మలమైన మనసుతో డ్యూటీలు నిర్వహించాలన్నారు. బస్సులను డిపో నుండి తీసే ముందే అన్ని విధాల పరీక్షించుకొని ప్రయాణించాలని తెలిపారు. ర్యాలీలో వెళ్లే సమయంలో అటుగా వచ్చే వాహన డ్రైవర్లకు గులాబీ పూలు ఇచ్చి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైద్య సేవలను విస్తృతం చేయాలి

**తాండూర్ :** పీహెచ్‌సీ పరిధిలోని ఏడు సబ్ సెంటర్‌లలో వైద్య సేవలను విస్తతం చేయాలని వైద్యాధికారి ఝాన్సీ అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ సబ్ సెంటర్లలో యాక్షన్ ప్లాన్ ప్రకారం గ్రామాలలో వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామపంచాయతీ ఆరోగ్య కమిటీల సమావేశాల్లో పాల్గొంటూ ప్రజలకు వైద్య సలహాలు సూచనలు అందించాలని సూచించారు. టీబీ, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వద్దులకు మహిళలకు వైద్య సలహాలు అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



**సికిల్ సెల్ అనిమియా పరీక్షలు**

ఆరోగ్యక కేంద్రంలోని సబ్ సెంటర్లలో సికిల్ సెల్ అనిమియా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. 0 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారికి నిర్వహించే ఈ పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-వాంకిడి

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ ఆరోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఆరోగ్య సమస్యలను తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇందులో వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.5లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు అరుణక్కనగర్‌లో కౌన్సిలర్ చీడం మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 5 లక్షల వ్యయంతో రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నరికి నరేష్, వార్డు అధ్యక్షుడు భీమిని రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు నియోజకవర్గ అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అగ్గు తిరుపతి.ఒడ్నాల, రమేష్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

## పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దష్టి సారించి అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మండలంలోని రాజంపేట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న గ్రామసభలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (ఉర్దూ మధ్యమం)ను సందర్శించి పాఠశాల పరిసరాలు, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవ్వాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా నాయకుడు ఇస్లాంబిన్ హసన్ డిమాండ్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ దేవిడ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 33 ప్రకారం ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు 5 శాతం, జీవో 13 ప్రకారం ఆదాయ పరిమితి లేకుండా వికలాంగులకు రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. తమకు సరైన న్యాయం చేసి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఖయ్యూమ్, బన్నమూర్తి, శ్రీనివాస్, రాజయ్య, రాజేష్, గుల్జార్, రవీందర్ పాల్గొన్నారు.

## 15వ జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-కౌటాల

జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మండల రిసోర్స్ కార్యాలయంలో మండల విద్యాధికారి గావుడే హనుమంతు ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. బోధంపల్లి, ముత్తంపేట్, గుండాయిపేట్, కౌటాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు 10 మంది హాజరు కాగా, ప్రథమ బహుమతి డోంగ్రి శృతిక జెడ్పీహెచ్ఎస్ ముత్తంపేట్, ద్వితీయ సీహెచ్ ఊర్మిళ, తతీయ నిఖిల్ జెడ్పీహెచ్ఎస్ కౌటాల అందుకున్నారు. ఇందులో ఉపాధ్యాయులు రమేష్, తులసి రామ్, ధర్మయ్య, గుణకర్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని రహపెల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడిచేసి నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడు చేసుకోవద్దన్నారు. ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదైతే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పేకాట, ఆన్‌లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడేవారి సమాచారం తెలియజేయాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పేకాట ఆడుతున్న లోకండి అత్మారం, చప్రే ప్రసాద్, జనగామ మహేష్‌లను పట్టుకోగా, మరో నలుగురు శ్రీను, లోనరీ సతీష్, బోయిరే రాజేందర్, గాజుల జలపతి పరారీలో ఉన్నారని తెలిపారు. అందరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇందులో పీసీలు మధు, రమేష్, సంజీవ్, దేవేందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి

నవతెలంగాణ-జైపూర్

గణతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాల ఆవిష్కరణ సందర్భంగా జెండా గద్దెల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ఆంబేద్కర్ చిత్ర పటం పెట్టాలని డీఎస్పీ నియోజకవర్గం నాయకులు రేగుంట రాకేష్ డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు చేపట్టిన లక్ష పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు పంపారు. జాతీయ జెండా గద్దెల వద్ద ఆంబేద్కర్ చిత్ర పటం పెట్టడంతో పాటు భారత రాజ్యాంగ పీఠికను చదివించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి కార్డులు పోస్టు చేస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష పోస్టు కార్డుల ఉద్యమం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తారని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల :** జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనిత వాక్కు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులకు ఆర్ట్, సైన్స్‌ల పై వ్యాస రచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వనిత వాక్కు ఆధ్వర్యంలో బాలిక దినోత్సవన్నీ జరుపుతూ మహిళల, బాలికల రక్షణ కొరకై పలు రకాలుగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాలికల అభ్యున్నతికై కరాటే, కర్రసాము శిక్షణతో పాటు మానసిక ఎదుగుదాలకు అవసరమగు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాఠశాల హెడ్ మాస్టర్ పద్మావతి, సఖి సెంటర్ నిర్వాహకులు, వనిత వాక్కు సభ్యులు జ్యోష్న చంద్రధత్, కవిత, సునీత చందన పాల్గొన్నారు.



## బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి




నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీల లాగే పోస్టుల రిజర్వేషన్‌లు బీసీ కు వర్తింపజేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉన్నట్లే బీసీల సామాజిక రక్షణ భద్రతపై బిసి యాక్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రంలో 2లక్షల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి కేంద్రంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50శాతం సీలింగ్ రిజర్వేషన్లను ఎత్తేసి జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక అమలు చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 50శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచేందుకు పెద్ద మొత్తంలో ఉద్యమలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, జిల్లా కార్యదర్శి శాఖపూరి భీంసేన్, సీనియర్ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, కీర్తి భిక్షపతి, ఆరెందుల రాజేశం, బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు హనుమండ్ల శంకర్ పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-తాండూర్

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని మాదారం ఎస్సై సౌజన్య అన్నారు. శుక్రవారం తంగళ్ళపల్లి పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం పురుషులతో సమానమైన హక్కులు ప్రత్యేక చట్టాలను కల్పించిందని తెలిపారు. ఉచిత నిర్బంధ విద్య స్వేచ్ఛ సమానత్వం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మూఢనమ్మకాలు, లింగ వివక్ష బాల్య వివాహాలు సమస్యలను నివారించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బాలిక దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు ఈ యొక్క పోటీల్లో పాల్గొన్న వారందరికీ జనవరి 26 రోజున బహుమతులు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ వి107ఏ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కేశెట్టి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్, కార్యదర్శి కాసానగొట్టు మని కృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, మాజీ అధ్యక్షుడు కాసం భాస్కర్, గందె వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, అరుణ, నరేందర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

**కేజీబీవీలో..**

తాండూర్ కేజీబీవీలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ కవిత మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో రాణిస్తే సమాజంలో మంచి మార్పులు సంభవిస్తాయని తెలిపారు. బాలికల చదువుతూ కుటుంబం సమాజం పురోగతి చెందుతుందని బాలికల పట్ల వివక్షత విడనాడాలని తెలిపారు.

## స్వీయ రక్షణ చర్యలు పాటించాలి



నవతెలంగాణ-జైపూర్

వాహనదారులు విధిగా స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటించాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం భీమారం మండల కేంద్రంలో ఎస్సై శ్వేతతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనపై గ్రామస్తులకు అవగాహన కల్పించడానికి విద్యార్థులతో బస్టాండ్ నుండి ఆవుడం ఎక్స్ రోడ్డు వరకు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు, బంధువులు వాహనాలు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చూడాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ధృవపత్రం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. గడువు ముగియకముందే ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేసుకోవడం మంచిదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా, నెంబర్ ప్లేట్ లేకపోయినా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మాచర్ల ఆనంద్‌పాల్, కానిస్టేబుల్ కిరణ్, నసీర్, రవళి, స్రవంతి, హోంగార్డు లస్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన కాంప్లెక్స్ సమావేశాలు

నవతెలంగాణ-తాండూర్

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల కాంప్లెక్స్ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లేశం మాట్లాడుతూ పరీక్షల ఫలితాలు, వివిధ స్థాయిలో విద్యార్థుల బోధన, అభ్యసన ప్రక్రియలు వాటిలో ఏర్పడుతున్న కఠిన పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయులు సజనాత్మకంగా బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. పాఠశాలల హాజరు సమాచార పంపిణీ నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉమా, రిసోర్స్ పర్సన్‌లు వేణుగోపాలరావు, సంపత్, చంద్రశేఖర్, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

# కన్న కొడుకే..కాల యముడు

- కత్తితో గొంతు కోసి హతమార్చిన వైనం
- ఇందారంలో ఘటన

నవతెలంగాణ-జైపూర్

కనిపెంచి పెద్ద చేసిన కొడుకే కాల యముడయ్యాడు. గాఢ నిద్రలో ఉన్న తండ్రిని అతి కిరాతకంగా కత్తితో గొంతు కోసి చంపాడు. ఇందారం గ్రామంలో గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనతో ఊరు ఉలిక్కిపడింది. శుక్రవారం ఉదయం రక్తపు మడుగులో పడి ఉన్న రాజన్న మృతదేహాన్ని చూసిన కాలనీవాసులు, గ్రామస్తులు కలవరపడ్డారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న ఆవిడపు రాజన్న గురువారం ఉదయం యథావిధిగా ఇంటి నుండి బయటకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. గాఢ నిద్రలోకి జారుకోగానే కొడుకు ఆవిడపు సాయి సిద్ధార్థ అలియాస్ సిద్ధు తన ఇద్దరు స్నేహితుల సాయంతో రాజన్న గొంతును విచక్షణా రహితంగా కోశాడు. హత్య చేసిన అనంతరం నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మృతుని భార్య భాగ్య నాలుగు రోజుల క్రితం ఆర్థికపరమైన సమస్యతో భర్త రాజన్నతో గొడవ పడి తన సోదరుని ఇంటికి వెళ్లినట్టు తెలిసింది. మత్తు పదార్థాలకు అలవాటుపడిన నిందితుడు సాయి సిద్ధార్థ తల్లిదండ్రులు గొడవ పడుతుండటం చూసి తండ్రిని చంపాలన్న నిర్ణయానికి వచ్చినట్టు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీధర్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ కలహాల కారణంగా హత్య జరిగిందని ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.




రక్తపు మడుగులో రాజన్న, పక్కన ఫైల్ ఫోటో

## అక్రమ కేసును భేషరతుగా వాపసు తీసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

హాజీపూర్ మండల విలేకరులపై నమోదు చేసిన అక్రమ కేసును బేషరతుగా వాపస్ తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ), టీయూడబ్ల్యూజే హెచ్143, డబ్ల్యూజేఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల గొంతుకై నిలిచే జర్నలిస్టుల పై వేధింపులు ఆగడం లేదని, వార్త రాసిన జర్నలిస్టులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామస్తులకు జరిగిన అన్యాయంపై బాధితుల పక్షాన రాసిన ఓ వార్త కథనం ప్రచురించగా, సంబంధిత శాఖ అధికార యంత్రాంగం స్పందించి అట్టి కథనం నిజమని నిర్ధారించిన తర్వాత సదరు అధికారి పై చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఆ అధికారి ఉద్దేశ్యపూర్వకంగా కక్ష్యతో సదరు విలేకరుల పై తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌నుక కోరారు.



లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలకు పిలుపునిస్తామని, న్యాయం జరిగే వరకు నిరసనలు చేపాడుతామని హెచ్చరించారు. జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బెహరాన్‌లో తిమ్మాపూర్ వాసి మృతి

నవతెలంగాణ-జన్నారం

బతుకుదెరువు కోసం బెహరాన్ దేశం వెళ్లి... రోడ్డు ప్రమాదంలో తన ప్రాణాలు కోల్పోయాడు జన్నారం మండలం తిమ్మాపూర్‌వాసి. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కూకటికారి రమేష్ (47) తన కుటుంబ పోషణ, బతుకుదెరువు కోసం మూడేండ్ల క్రితం బెహరాన్ దేశం వెళ్లాడు. ఆ దేశంలో ఈనెల 20వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మొత్తం ముగ్గురు మతి చెందారు. అందులో రమేష్‌తో పాటు మరొక్కరు అక్కడికక్కడే మృతి చెందగా ఇంకో వ్యక్తి తెల్లవారు మతి చెందినట్లు తెలిసింది. రోడ్డు ప్రమాదం జరిగిన రోజునే గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు తెలిసినప్పటికీ హార్ట్ పేషెంట్ అయిన మృతుడి భార్య చంద్రికకు తెలియకుండా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు జాగ్రత్త పడ్డారు. చివరకు తన భర్త మృతి చెందిన తెలపడంతో కన్నీరు మున్నీరయింది. హదయం పగిలేలా ఏడ్చింది. గ్రామంలో విషాద ఛాయల అలముకున్నాయి. రమేష్‌కు కుమార్తె కావ్య, కుమారుడు కౌశిక్ ఉన్నారు. బెహరన్ దేశం నుంచి అతని మతదేహాన్ని తీసుకురావడానికి తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మట్టేటి కొమురయ్య, తిమ్మాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ కె.శ్రీనివాస్‌ల ద్వారా తెలంగాణ ఎన్ఆర్ఐ చీఫ్ సెక్రటరీ చిట్టిబాబు బెహరాన్ దేశానికి సమాచారం అందించి ఆమతదేహాన్ని త్వరగా తీసుకురావడానికి సహకరించారు. అలాగే గల్ఫ్ సంక్షేమ సమితి సభ్యులు కూడా అమతదేహం తీసుకురావడానికి బెహరాన్ దేశంలో ఉండే ప్రభుత్వ కార్యక్రమాలన్ని పూర్తి చేసి సహకరించారని గల్ఫ్ సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య, ప్రధాన కార్యదర్శి పెరుగు మల్లికార్జున్ పట్టణ అధ్యక్షుడు దుమల ఎల్లయ్య తెలిపారు.




**స్వగ్రామానికి మృతదేహం**

ఈనెల 20వ తేదీన బెహరాన్ దేశంలో మతి చెందిన కుక్కటికాటి రమేష్ మతదేహం శుక్రవారం స్వగ్రామం తిమ్మాపూర్ గ్రామానికి చేరుకుంది. రమేష్ శవపేటికను చూసి వారి కుటుంబ సభ్యులు అతని భార్య చంద్రిక, కన్నీటి పర్యంతమయ్యారు. వారి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు ఏడుపులు విని గ్రామస్తులు కన్నీటి, శోకసంద్రంలో మునిగిపోయారు. ఇలాంటి విషాద సంఘటనలు జరగడం గ్రామంలో ఇదే మొదటిసారి అని గ్రామ పెద్దలు తెలిపారు... అనంతరం అతని అంతక్రియలను వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు బాధ తప్త హదయాలతో పూర్తి చేశారు. మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి నాయకులు చంద్రయ్య, వెంకటయ్య, శ్రీనివాస్ , మల్లయ్య గంగాధర్ శంకర్, లచ్చయ్య, రవి, నరేష్,రాజన్న,సుధాకర్, అంత్యక్రియలో పాల్గొన్నారు.

# కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బీసీలు ఉద్యమించాలి

నవతెలంగాణ-మంచిర్యాల

బీసీల సామాజిక న్యాయ ఆకాంక్షలని దేశ రాజకీయ ఎజెండాపైకి తీసుకొచ్చిన మహానుభావుడు కర్పూరి ఠాకూర్ అని వివిధ బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. కర్పూరి ఠాకూర్ శతజయంతి సందర్భంగా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాలలో జరిగిన సభలో వారు పాల్గొని ప్రసంగించారు. 1970 దశకంలో రెండు సార్లు బీహార్ ముఖ్యమంత్రిగా కర్పూరి ఠాకూర్ పనిచేశారన్నారు. అట్టడుగు మంగలి కులంలో పుట్టి అత్యున్నత స్థానానికి ఎదిగిన బీసీ నాయకుడిగా నిలిచాడని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న కర్పూరీ ఠాకూర్‌ని అగ్రవర్ణాలు కుట్రతో పదవి నుండి దించేశాయన్నారు. బీసీల న్యాయమైన రిజర్వేషన్లు, చట్టసభల్లో వాటా మొదలగు వాటిని రాజకీయ అంశాలుగా మలిచిన ఘనత కర్పూరి ఠాకూర్ కే దక్కుతుందని వారు తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తితో బీసీలు ఉద్యమించి ప్రభుత్వాల మెడలు వంచి సామాజిక న్యాయాన్ని దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం,




బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల అంజయ్య, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతే రామదాసు, సామాజిక ఉద్యమకారుడు కామిల్ల జయ రావు, రిటైర్డ్ ఎంఈఓ రాజేశం గౌడ్, సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు వేముల కిరణ్, సీనియర్ బీసీ నాయకులు కొండా శంకరయ్య, ఊరుకొండ సమ్మయ్య, రాజన్న చారి, వెన్నంపల్లి తిరుపతి, రాజేందర్ పాల్గొన్నారు.



## మడుగులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-తాండూర్

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చాకేపల్లి గ్రామానికి చెందిన జక్కుల మొండి (50) ప్రమాదశాత్తు మడుగులో పడి మరణించాడని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గురువారం అచలాపూర్ శివారులో చేపలు ఉన్న పెద్ద మడుగులోకి వెళ్ళి వలవేస్తూ ప్రమాదవశాత్తూ వల కాళ్ళకు, చేతులకు చుట్టుకొని చనిపోయినాడని ఎస్సై తెలిపారు. మతుని తల్లి జక్కుల వెంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ జీవీఆర్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం సూర్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు అఫ్రోజ్ ఖాన్, దూలం శ్రీనివాస్, కొండపర్తి శంకర్, అగ్గు మల్లేష్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఉపరితల గనిలో జీవీఆర్ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ బోనస్ యాక్ట్ ప్రకారం బోనస్‌లు చెల్లించాలని, పెరిగిన నిత్యావసర వస్తువులకు అనుగుణంగా జీతాలను పెంచాలని, ప్రతి నెల ఏడవ తేదీన జీతాలను చెల్లించాలని అన్నారు. కక్ష సాధింపులతో విధుల నుంచి తొలగించిన కార్మికులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, భూ నిర్వాసితుల చట్టం ప్రకారం స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇతర ఓసీలలో ఇచ్చే మాదిరిగా అలవెన్సులు, ప్రోత్సహకాలను ఇవ్వాలని అన్నారు. ఇందులో నాయకులు చక్రవర్తి, పవన్, మల్లేష్, ప్రసాద్, ప్రశాంత్, సాగర్, వంశీ, రవి, కృష్ణ, తిరుపతి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై కళాజాతా



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని మేదరిపేట గ్రామంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బందం శుక్రవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆటపాటల ద్వారా కళాకారులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. దోమల వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాటివల్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఇందులో తెలంగాణ సాంస్కృతిక సారథి బందం సభ్యులు రమేష్, కృష్ణ, రాజు, తిరుపతి, సత్యం, కృష్ణ, మండల వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-లక్షెట్టిపేట

ఎంపీడీఓ కె.సరోజ ఆమె మామ పూర్వ్రడు భూమారెడ్డి జ్ఞాపకార్థం ఆదివాసీ గిరిజనులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని తలమలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ-కిషోర్ కుమార్ రెడ్డి దాదాపు 25 గిరిజన కుటుంబాలకు ఈ దుప్పట్లు, పిల్లలకు బిస్కెట్స్, అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కొత్త సుజాత, మంచికట్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ మాజీ సీఎం జయంతి వేడుకలు



నవతెలంగాణ-జన్నారం

బీసీ రాజ్యాధికార ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఠాగూర్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో రాష్ట్రంలో బీసీ మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు అమలు పరిచారని గుర్తు చేశారు. కర్పూరి ఠాగూర్‌ని ఆదర్శంగా తీసుకుని తెలుగు రాష్ట్రంలోనూ బీసీ రిజర్వేషన్లను అమలు పరచాలన్నారు. బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, కరీంనగర్ కన్వీనర్ ఏకే నరసింహులు, భాస్కర్ గౌడ్, వజ్జల లచ్చన్న, ఐలవేణి రవి, పూసల రాజన్న, పురుషోత్తం, రమణ, నరేందర్, శేఖర్, మహేష్, రాజన్, సత్తన్న, శశిధర్, గంగన్న, సాగర్, సన్నీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**నవతెలంగాణ-నార్నూర్**

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం గర్భిణులకు డాక్టర్ రాంబాబు వైద్య పరీక్షలు నిర్వహించారు. తాడిహత్నూర్ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న 8 గ్రామాల పరిధిలో ఉన్న 29 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో సీహెచ్ఓ లక్ష్మి, హెచ్ఈఓ తులసిదాస్, పీహెచ్ఎన్ఓ సుశీల, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, సతవ్వ, వైద్య సిబ్బంది సవితా, అంజలి, సింధు, కైలాస్, ఈశ్వర్, గోకుల్, జవహర్ లాల్, ఆశా కార్యకర్త లు ఉన్నారు.



## ఆస్పత్రి నూతన భవనం పరిశీలన

**నవతెలంగాణ-తలమడుగు**

రూ.కోటి 36 లక్షలతో మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఉమ్రి, కుచులాపూర్ సబ్ సెంటర్‌లను శుక్రవారం పీఆర్ఓ డాక్టర్ వంశీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పనులు ఈ నెలలోనే పూర్తి కావాల్సి ఉండగా, పనులు ఆలస్యం కావడంతో ఇంకా పూర్తికాలేదన్నారు. త్వరిగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట సహకార సంఘం ఉపాధ్యక్షుడు నల్ల పద్మకర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



## మహిళల అభివృద్ధికి పెద్దపీట

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**నవతెలంగాణ-కడెం**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సంచార చేపల విక్రయం వాహనంతో పాటు పచ్చళ్ల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దుకాణాలలోనే ప్రజలు విక్రయాలు చేపట్టాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళ శక్తి క్యాంటీన్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అపోహలు వీడాలన్నారు. నిజమైన అర్హులను గుర్తించి అన్ని రకాలుగా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ అరుణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు గొల్ల వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బరుపటి రమేష్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడిగెల భూషణ్, తాళ్లపెల్లి రమేష్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో గందరగోళం

**నవతెలంగాణ-తలమడుగు**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి అందజేయాలనే ఉద్దేశంతో గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు. సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వ పథకాల గురించి, గ్రామస్తులకు వివరించారు. అర్హులు, అనర్హుల వివరాలను సరిగ్గా తెలియజేయాలని గ్రామస్తులు అధికారులను పట్టుబట్టడంతో ఇటు అధికారులు, అటు గ్రామస్తులు ఎవరేం మట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు కొంత మందికే పింఛన్ మంజూరు చేయడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని వందలాది మంది ఉపాధి హామీ పనులకు వెళ్తుంటే కొంత మందినే గుర్తించి పథకాల అమలు చేయడం సరి కాదని, ఇండ్లు రేషన్ కార్డు ఎవరికి ఇస్తారు, ఎప్పుడిస్తారో చెప్పాలంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొనగా గ్రామస్తులు గ్రామసభ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి గజానంద్, ఎంపీడీఓ శేఖర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రోహిదాస్, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్‌రూరల్ :** మండలంలోని బూర్నూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ కొనసాగింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలను ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు 117, ఆత్మీయ భరోసా 43, రేషన్ కార్డులు 5, రేషన్‌కార్డులో చేర్పులు 42 వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, అధికారులు. పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-నేరడిగొండ**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలపైన చర్చ ఉంటుందన్నారు. అంతే కాకుండా ఆయా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజలు, కార్మికులు, యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేసు సురేందర్, మండల నాయకులు లక్ష్మణ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రావణ్, నర్సన్న పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**నవతెలంగాణ-తలమడుగు**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని భరంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష మాట్లాడారు. భారత దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్యా, పోషకాహారం, చట్టపరమైన హక్కులు, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆడపిల్లల చదువుతోనే సాధికారత సాధించవచ్చు తెలిపారు. కార్యక్రమంలో సఖి కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూలు అందజేత

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్**

బడిలో మార్పు బడి, బాగులో నేను, కార్యక్రమంలో భాగంగా మావల మండలం కేఆర్‌కే కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 150 విద్యార్థులకు మండల విద్యాధికారి సోమయ్య, ఉపాధ్యాయులు నవీన్ యాదవ్, బాలకిషన్ శుక్రవారం షూలు అందజేశారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అలీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ రజియా సుల్తానా, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, బాలకిషన్, నీలమ్మ స్వరూప, శృతి, శ్రావణి, కిరణ్, కిషోర్ పాల్గొన్నారు.

# బాలబాలికలకు సమాన హక్కులు




**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

లింగవివక్షత లేకుండా బాలబాలికలకు రాజ్యాంగం సమాన హక్కులను కల్పించిందని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. శుక్రవారం లిటిల్ స్టార్ స్కూల్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ బాలబాలికలకు రాజ్యాంగం సమాన హక్కులను కల్పించిందన్నారు. లింగ వివక్షత లేకుండా అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. చిన్నారుల కోసం డీఎల్ఎస్ తరపున ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేశామన్నారు. పోలీసు స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయడానికి బయపడే వారు డీఎల్ఎస్‌ఏను సంప్రదించాలన్నారు. విద్యాతోనే అన్ని సాధ్యమవుతాయని, ఆ దిశగా విద్యార్థులు కష్టపడి చదువాలన్నారు. క్రమశిక్షణ కూడా చాల ముఖ్యమని, భవిష్యత్తులో ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, పీపీలు రమణరెడ్డి, మధుకర్, వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ కమలకర్‌రెడ్డి ఉన్నారు.

# ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల దినోత్సవం



**నవతెలంగాణ-నిర్మల్‌టౌన్**

ఆర్టీసీ డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే డ్రైవర్స్ డేను నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ మేనేజర్ సాలోమన్, నిర్మల్ జిల్లా డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో బస్ డిపో నుంచి శివాజీ చౌక్ వరకు ఆర్టీసీ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. వాహనదారులకు పుష్పాలను, చాక్‌లెట్‌లను పంచి పలు సలహాలను సూచనలు ఇచ్చారు. మోటార్ సైకిల్ నడిపేవారు విడిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని అతివేగం అజాగ్రత్తగా వాహనాలను నడుపొద్దని సూచించారు. అలాగే కార్లు నడిపే వారు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు.

**ఉత్తమ డ్రైవర్లకు ఘన సన్మానం...**

ఆర్టీసీ డిపోలో ఎలాంటి ప్రమాద రహిత ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లను డ్రైవర్స్ డే సందర్భంగా సన్మానించారు. డ్రైవర్లు శంకర్ నాయక్, అమర్ సింగ్, కొండయ్య, దశరథ్ ప్రమాదాలు జరుగకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారని తెలిపారు. తోటి డ్రైవర్లు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు



**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన నాగోబా జాతర ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్‌లో దర్బార్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతరలో ఇంతవరకు పార్కింగ్ స్థలంతో పాటు గుడి ఆవరణలో సీసీ కెమెరాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ఈఓ రాజమౌళిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతరలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా రౌండ్ ది క్లాక్ సానిటేషన్‌తో పాటు రక్షిత తాగునీటి తదితర సౌకర్యం కల్పించాలన్నారు. ట్రైబజార్‌లో వచ్చిన ఆదాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గోవాడ్‌తో పాటు మర్రి చెట్టు, పోలీసు క్యాంపు వద్ద మరుగుదొడ్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఓ రాథోడ్ రవీందర్‌కు ఆదేశించారు. ఎవరైనా వీఐపీలు వచ్చే అవకాశం ఉన్నందున బారీ కేడ్స్, హెలిప్యాడ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్, ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ, పటేల్ వెంకట్ రావ్, చైర్మెన్ ఆనంద్‌రావ్ పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను చదివించాలి

● డీఎస్పీ మండలాధ్యక్షులు గాజుల గంగయ్య



**నవతెలంగాణ-నేరడిగొండ**

విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులచే చదివించాలని డీఎస్పీ మండలాధ్యక్షులు గాజుల గంగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన పోస్టల్ కార్యాలయ బాక్స్‌లో పోస్ట్‌కార్డు ఉద్యమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా సంస్థలలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిరోజు ప్రార్థనలో భాగంగా చదివించాలని అన్నారు. భారతదేశ సమస్తాన్ని అది శాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగ అమలు దినం రిపబ్లిక్ డే రోజు జనవరి 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా.అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని కోరారు. భారత రాజ్యాంగ విలువలు సమాజానికి తెలియకుండా ఇన్నేండ్లు పాలకులు ప్రజలను మోసం చేశారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర నాయకులు కార్తీక్, గాజుల అంజయ్య, సుద్దాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ఉశన్న, గాజుల లక్ష్మణ్, గజ్జల లక్ష్మణ్, ఓరగంటి రాజయ్య పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**నవతెలంగాణ-నేరడిగొండ**

మండలంలోని వడూర్ గ్రామంలో రూ.51లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. అందులో భాగంగా షాదీఖాన నిర్మాణానికి రూ.5లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు, సవారీ బంగ్లా షెడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు, మహాలక్ష్మి ఆలయ టెంపుల్ షెడ్డు నిర్మాణానికి రూ.3లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15లక్షలు, సాయిబాబా షెడ్డు నిర్మాణానికి రూ.15లక్షలు, భవానితండ గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3లక్షలు, అమృత్ తండలో సీసీ రోడ్లకు రూ.3లక్షలు, హైమాస్ లైట్ల నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ వడూర్ గ్రామాభివృద్ధి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నేరడిగొండ వీడీసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, వడూర్ మాజీ ఉప సర్పంచ్ ఫయాజ్, ఎంపీటీసీలు పండరి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



**నవతెలంగాణ-నేరడిగొండ**

మండల కేంద్రంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాల పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని శుక్రవారం కళాశాల యజమాన్యం నిరసన తెలిపింది. ఈ సందర్భంగా సాయి చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సామ రాజ్ కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రియంబర్స్‌మెంట్ రాక విద్యార్థులు, అధ్యాపకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా కళాశాలలపై ఆధారపడి ఉన్న అధ్యాపకులు రోడ్డుమీద పడుతున్న పరిస్థితి నెలకొంటుందని అన్నారు. అనంతరం డా.బీఆర్ అంబేద్కర్, కుమురంభీం విగ్రహాలకు వినతిపత్రాలను అందించారు. అదేవిధంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉసికేల కార్తీక్, వైస్ ప్రిన్సిపల్ శరత్, కళాశాల అధ్యాపకులు లింగన్న, ముకుంద్‌రావు, రాజశేఖర్, రవి, దినేష్, సాయి, అరవింద్ పాల్గొన్నారు.

## ప్రయివేట్ కళాశాల యాజమాన్యం భిక్షాటన




**నవతెలంగాణ-బేల**

గత 3సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించటం లేదని శుక్రవారం మండలంలో ప్రయివేట్ కళాశాల యజమాన్యం బిక్షటన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కీర్తన డిగ్రా కళాశాల ప్రిన్సిపల్ పుష్ప మాట్లాడారు. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో అధ్యాపకులు, యజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. కార్యక్రమంలో కాలేజీ లీగల్ సలహాదారు నల్లపు సాగర్, అధ్యాపకులు ఆమోల్, కిష్టారెడ్డి, సంజీవ్, బిందు, విజయ, సౌందర్య, ప్రియాంక పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**నవతెలంగాణ-తలమడుగు**

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దాత సత్యనారాయణ ఉపాధ్యాయుడు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. అంతకుముందు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులందరూ బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం దాతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్వామి, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, గజానన్, నాందేవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం




**నవతెలంగాణ-నిర్మల్‌టౌన్**

ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు జెజె షిండే జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 22 మంది యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎందరో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఎటువంటి అపోహలకు పోకుండా యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాదం అరవింద్, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల ప్రమోద్, కోశాధికారి బద్రి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సునీల్, మరుకుంట రాము, ప్రభాకరరెడ్డి, వినేష్, శేఖర్, సాదం ఆనంద్, కొబ్బరి శ్రీనివాస్, నేరేళ్ల ప్రదీప్, రక్తదాతలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నారాయణగౌడ్

**నవతెలంగాణ-నిర్మల్‌టౌన్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పొన్నం నారాయణగౌడ్‌ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నారాయణగౌడ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీలను ఐక్యం చేసి బీసీల సమస్యల పరిష్కారం కొరకు పూర్తిగా కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

## ద్విచక్రవాహనం చెట్టుకు ఢీకొని యువకుడు మృతి

**నవతెలంగాణ-జైనథ్**

అతివేగంతో ద్విచక్ర వాహనంతో చెట్టును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం... లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కుష్నపెల్లి మహేష్(23) ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.